తెలంగాణ యక్షగాన పితామహుడు ఎవరు?

నవంబర్ 27 తరువాయి

143. కింది వాక్యాలను పరిశీలించండి.

1. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం బోనాల పండుగను రాష్ట్రపండుగగా 2014, జూన్ 17న ప్రకటించింది.

2. హైదరాబాద్‌లో ఇస్కాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ దేవాలయం అబిడ్స్‌లో ఉంది

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?

ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

జవాబు : బి

వివరణ : ఇస్కాన్ టెంపుల్ (హైదరాబాద్) – ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్షస్‌నెస్ అనేది అంతర్జాతీయ కృష్ణ భక్తుల సమాజం. వీరు అంతర్జాతీయంగా భగవద్గీతను, కృష్ణ తత్వాన్ని ప్రచారం చేస్తూ ప్రతి పట్టణంలో శ్రీకృష్ణ మందిర నిర్మాణానికి కృషి చేస్తారు. హైదరాబాద్‌లో ఇస్కాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ దేవాలయం అబిడ్స్‌లో ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం బోనాల పండుగను రాష్ట్రపండుగగా 2014, జూన్ 16న ప్రకటించింది.

144. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళీ దేవాలయం గురించి కింది వాక్యాలను పరిశీలించండి.

1. ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో రెండు రోజుల పాటు అమ్మవారి బోనాల జాతరకు నగర ప్రజలేకాకుండా తెలంగాణ జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారు

2. 1812లో సికింద్రాబాద్ ప్రాంతంలో ప్రజలు కలరా బారిన పడి ఎంతోమంది మరణించారు

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?

ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

జవాబు : ఎ

వివరణ : సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళీ దేవాలయం (హైదరాబాద్)

- రెండు శతాబ్దాల చరిత్ర ఉన్న ఉజ్జయిని మహంకాళీ ఆలయం సికింద్రాబాద్‌లోని భక్తులకు అమ్మవారు దర్శనమిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో రెండు రోజులపాటు అమ్మవారి బోనాల జాతరకు నగర ప్రజలే కాకుండా తెలంగాణ జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తారు. 1813లో సికింద్రాబాద్ ప్రాంతంలో ప్రజలు కలరా బారిన పడి అనేక మంది మరణించారు. దీంతో మిలిటరీలో పనిచేస్తున్న సురతి అప్పయ్య అనే స్థానికుడు మధ్య భారతంలోని ఉజ్జయినీ మహంకాళీ అమ్మవారిని దర్శించుకొని కలరా నుంచి ప్రజలను విముక్తి చేస్తే సికింద్రాబాద్‌లో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తామని వేడుకున్నారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలు కలరా వ్యాధి నుంచి రక్షించబడ్డారు. ఆ విధంగా 1818లో ఆలయ నిర్మాణం చేపట్టి అమ్మవారి విగ్రహం కట్టెతో చేయించి ప్రతిష్ఠించారు. 1864లో సురతి అప్పయ్య కట్టె విగ్రహం స్థానంలో నేటి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. గతంలో ఇక్కడ పెద్ద బావి ఉండగా దాన్ని మరమ్మతు చేస్తున్న సమయంలో శ్రీ మాణిక్యాల దేవి విగ్రహం లభించింది. ఈ విగ్రహాన్ని గర్భాలయం ముందున్న అమ్మవారి విగ్రహానికి కుడివైపు ప్రతిష్ఠించారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళీ అమ్మవారి దేవాలయాన్ని 1953లో దేవాలయ ధర్మాదాయ శాఖ తమ ఆధీనంలోకి తీసుకుని భక్తుల సౌకర్యార్థం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సంవత్సరంలో రాష్ట్రప్రభుత్వం బోనాల పండుగను రాష్ట్రపండుగగా 2014, జూన్ 16ను ప్రకటించింది.

145. యక్షగానం గురించి కింది వాక్యాలను పరిశీలించండి.

1. తెలుగులో రచించిన తొలి యక్షగానం ప్రోలుగంటి చెన్నశౌరి రచించిన 'సౌభరిచరిత్రం'

2. తెలంగాణ యక్షగాన పితామహుడుగా ప్రసిద్ధి చెందిన కవి 'చెర్విరాల భాగయ్య'

3. సుద్దాల హనుమంతు, సుద్దాల అశోక్ తేజ రచించిన యక్షగానం 'వీర తెలంగాణ'

4. పాల్కురికి సోమనాథుడు రచించిన పండితారాధ్య చరిత్రలోని పర్వత ప్రకరణలో యక్షగానం గురించి చెప్పారు

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?

ఎ) 1, 2 సరైనవి బి) 1, 2, 3, 4 సరైనవి
సి) 2, 3 సరైనవి
డి) 3 సరైనది

జవాబు : బి

వివరణ : యక్షగానం 13వ శతాబ్దం నాటికి ఎంతో వైభవాన్ని సంతరించుకుంది. పాల్కురికి సోమనాథుడు రచించిన పండితారాధ్య చరిత్రలోని పర్వత ప్రకరణలో యక్షగానం గురించి చెప్పారు. ఇందులో నా దట గంధర్వ యక్ష విద్యాధరాధులై పాడెడు నాడెదు వార అని వివరించాడు. ఈ కళారూపం కురవంజి లేదా కొరవంజి అనుసరణ వచ్చిందని సాహిత్య చరిత్రకారుల అభిప్రాయం. యక్షగానం మొదట గానరూపంలో క్రమక్రమంగా సంవాదరూపాన్ని సంతరించుకుంది. తెలుగులో రాసిన తొలియక్షగానం ప్రోలుగంటి చెన్నశౌరి రచించిన సౌభరిచరిత్రం. ఇది లభించని కారణంగా ఈ కళారూపంలో మొదటిసారి కందుకూరి రుద్రకవి రచించిన సుగ్రీవ విజయాన్ని తొలి తెలుగు యక్షగానంగా పేర్కొన్నారు. జక్కుల జాతి వారు గానం చేసిన కళనే యక్షగానం అంటారు. సీతాకల్యాణం, ఉషాపరిణయం వంటి పౌరాణిక గాథలు యక్షగానంలో కనిపిస్తాయి. పురాణేతిహాసాల్లో ప్రసిద్ధ కథను నృత్యసంగీతంలో వినికిడి చేయడం యక్షగాన శైలి. ఈ కళ పుట్టిల్లు కర్ణాటక రాష్ట్రమైనప్పటికీ ఆంధ్ర, తెలంగాణల్లో కూడా దీనికి ఆదరణ ఉంది. తెలంగాణలో ధర్మపురి శేషాచల కవి, యామునాల శేషాచల ముద్దమకవి మొదలైన వారు యక్షగానంలో తమ సేవలందించారు. యక్షగానాన్ని తెలంగాణ ప్రజలు 'వీధి బాగోతం' అని పిలుస్తారు. తిరునగరి రామాంజనేయులు పోలీసు తర్వాత వీధి భాగవతాన్ని రాశారు. 1950లో అధిక ప్రాచుర్యం పొందిన ఈ వీధి భాగోతాన్ని కాంచనపల్లి చిన వెంకటరామారావు రచించారు. ఇందులో ఈయన 'కౌలుదారుల గెంటి కాస్తు పెట్టితిని కానీ భూములన్నీ గైడునకలేదు' అని భూస్వాముల గురించి చెప్పారు. తెలంగాణ యక్షగాన పితామహుడిగా ప్రసిద్ధి చెందిన చెర్విరాల భాగయ్య రచనల్లో ముఖ్యమైనవి కనకతార, కాంతామతి చరిత్ర, అల్లీరాణి, మాయాసుభద్ర మొదలైనవి. సుద్దాల హనుమంతు, సుద్దాల అశోక్ తేజ రచించిన యక్షగానం 'వీర తెలంగాణ'. యక్షగాన సాహిత్యంపై మొదటి సారి పరిశోధన చేసిన వాళ్లలో డా. ఎస్వీ జోగారావు ముఖ్యులు.

గ్రూప్స్ ప్రత్యేకం
ఉద్యమ చరిత్ర

146. గొందెలి గురించి కింది వాక్యాలను పరిశీలించండి.

1. సాహిత్య గ్రంథాల్లో గొందెలి శాస్త్రీయ నృత్య రూపకంగా కాకుండా నృత్య ప్రదర్శన కళగా ఆదరించిన జానపద కళ

2. దేశీయ కళలను మొదట ప్రస్తావించింది 'హాలుని' గాథాసప్తశతి, నన్నయ 'ఆంధ్రమహాభారతం' మొదలు ప్రధాన తెలుగు సాహిత్య సారస్వత గ్రంథాలన్నీ గొందెలి నృత్య రూపకాన్ని దేశీ, జానపద కళగా అభివర్ణించారు

3. మహబూబ్ నగర్ జిల్లా అమ్రాబాద్ మండలంలో గొందెలి కళాకారులు ఉన్నారు

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?

ఎ) 1, 2 సరైనవి బి) 2, 3 సరైనవి
సి) 3 సరైనది డి) 1, 2, 3 సరైనవి

జవాబు : డి

వివరణ : గొందెలి

- గొందెలి అని పిలిచే జానపద కళ పూర్వరూపం కుండలి. కుండలి అంటే కుండల ఆకారంలో గుండ్రంగా వేదికపై తిరుగుతూ ప్రదర్శించే కళ. సాహిత్య గ్రంథాల్లో గొందెలి శాస్త్రీయ నృత్యంగా కాకుండా దేశీ నృత్య ప్రదర్శన కళగా ఆదరించిన జానపద కళ. దేశీయ కళలను మొదటిసారి ప్రస్తావించారు. 'హాలుని గాథాసప్తశతి' నన్నయ ఆంధ్రమహాభారతం మొదలు ప్రధాన తెలుగు సాహిత్య సారస్వత గ్రంథాలన్నీ గొందెలి నృత్య రూపకాన్ని దేశీ, జానపద కళగా అభివర్ణించారు. మహబూబ్‌నగర్ జిల్లా అమ్రాబాద్ మండలంలో గొందెలి కళాకారులు ఉన్నారు. ఈ గొందెలిని కుండలినా పుష్పగంధి అనే సుందరి ప్రదర్శించిందని చాలా మంది కవులు అంటారు. కానీ పాల్కురికి కాకతీయుల కాలంలో పురుషులు ప్రదర్శించారని తన బసవపురాణంలో పేర్కొన్నారు. గొందెలి నర్సింహారావు బృందం తుల్జాభవాని కథలో పాత్రలను అభినయించారు. అయితే తుల్జాభవాని కథ శివాజీ దండయాత్ర సమయంలో మహారాష్ట్ర నుంచి తెలంగాణకు విస్తరించింది.

147. భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయం గురించి కింది వాక్యాలను పరిశీలించండి.

1. ప్రతిసంవత్సరం చైత్రశుద్ధ నవమి రోజున శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా జరుగుతుంది. ఈ కళ్యాణం సందర్భంగా స్వామివారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, తలంబ్రాలను ముఖ్యమంత్రి సమర్పిస్తారు

2. నేలకొండపల్లి గ్రామ నివాసి అయిన కంచర్ల గోపన్న గొప్ప రామభక్తుడు. భక్త రామదాసుగా కీర్తించబడ్డారు

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?

ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

జవాబు : డి

వివరణ : ప్రసిద్ధ సీతారామచంద్రస్వామి ఆలయం గోదావరి నది ఒడ్డున భద్రగిరి కొండపై ఉంది. ఈ ఆలయం 1674లో నిర్మించారు. భద్రుడనే మహర్షి కఠోర తపస్సు చేయగా రాముడు ప్రసన్నుడై తన వద్దనే కొలువుంటానని వరమివ్వడం వల్ల ఈ క్షేత్రం భద్రాచలంగా పిలుస్తున్నారు. భద్రాచలం పరిసరాల్లో కుగ్రామంలో నివసించే తుమ్మల దమ్మక్కకు కలలో గుట్టపై సీతారామచంద్రులున్నారని గాంచి చిన్న మండపాన్ని కట్టినట్లు ఒక కథ వ్యాప్తిలో ఉంది. చారిత్రకంగా ఈ దేవాలయం 17వ శతాబ్ద నిర్మాణం అని తెలుస్తుంది. కుతుబ్‌షాహి సుల్తాన్‌ల చివరి పాలకుడు అబుల్ హసన్ తానీషా కొలువులో ప్రధానిగా మాదన్న, సైన్యాధిపతిగా అక్కన్న ఉండేవారు. వీరి మేనల్లుడైన కంచర్ల గోపన్నను భద్రాచలం తహసీల్దారుగా తానీషా నియమించాడు. ఈయనది నేలకొండపల్లి గ్రామ ప్రజల నుంచి శిస్తు వసూలు చేసి శ్రీరామునికి భద్రాద్రిలో దేవాలయం కట్టించాడు. దీంతో ఆగ్రహించిన తానీషా 12 సంవత్సరాలు గోల్కొండ కోటలో నిర్బంధించి చిత్రహింసలకు గురిచేశాడు. రామలక్ష్మణులు ఇతని భక్తికి మెచ్చి మారువేషంలో తానీషా సుల్తానుకు బంగారు తంకాల రూపంలో రుణం చెల్లించి రామదాసుని కారాగారం నుంచి విముక్తి చేశారు. సుల్తాన్ తానీషా సంతోషించి రామాలయ నిర్వహణకు మూడు గ్రామాలను అగ్రహారాలుగా ఇచ్చాడు. సాధారణంగా రామాలయాల్లో స్వామివారికి రెండు చేతులుంటే భద్రాచలంలో వెలసిన స్వామికి శంఖుచక్రాలతో నాలుగు చేతులుంటాయి. భద్రాచలానికి నైరుతి దిక్కున గోదావరిలో ఉష్ణగుండం ఉంది. ఈ జలంలో రామనవమి, వైకుంఠ ఏకాదశి నాడు అనేక మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తారు. ఏటా చైత్రశుద్ధనవమి రోజున శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణం జరుగుతుంది. ఈ కల్యాణం సందర్భంగా స్వామివారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, తలంబ్రాలను ముఖ్యమంత్రి సమర్పిస్తారు. ప్రత్యేకంగా గర్భగుడి ముందు కల్యాణమండపం నిర్మించారు. ధ్యానం చేసుకునే భక్తులకు ఇక్కడ ఉన్న భక్తరామదాసు ధ్యానమందిరం ప్రశాంతతను కలిగిస్తుంది. రామదాసు రాముడికి కానుకలుగా ఇచ్చిన బంగారు ఆభరణాలను నేటికీ దేవాలయంలో ప్రదర్శిస్తారు.

148. వైద్య సదుపాయాలకు సంబంధించి కింది వాక్యాలను పరిశీలించండి.

1. ఉస్మానియా మెడికల్ హైస్కూల్‌ను 1847లో నిర్మించారు. ఇదే తరువాతి కాలంలో అంటే.. 1927లో మెడికల్ కాలేజీగా మార్పు చెందింది

2. ఎర్రగడ్డ మెంటల్ హెల్త్ ఆస్పత్రిని 1908లో ప్రస్తుతం ఉన్న అమీర్‌పేటలో విశాలమైన ప్రదేశంలో నిర్మించారు

3. నిజామియా యునాని ఆస్పత్రిని ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ నిర్మించాడు

4. నీలోఫర్ పిల్లల వైద్యశాలను నిజాం నవాబు కోడలు నీలోఫర్ జ్ఞాపకార్థం నిర్మించారు

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?

ఎ) 1, 2 సరైనవి బి) 2, 3 సరైనవి
సి) 2, 3, 4 సరైనవి డి) 3 సరైనది

జవాబు : సి

వివరణ : వైద్యసదుపాయాలు

- ఉస్మానియా మెడికల్ హైస్కూల్‌ను 1847లో నిర్మించారు. ఇదే తరువాతి కాలంలో అంటే.. 1927లో మెడికల్ కాలేజీగా మార్పు చెందింది
2. ఎర్రగడ్డ మెంటల్ హెల్త్ ఆస్పత్రిని 1908లో ప్రస్తుతం ఉన్న అమీర్‌పేటలో విశాలమైన ప్రదేశంలో నిర్మించారు
3. నిజామియా జనరల్ ఆస్పత్రిని అఫ్జల్‌గంజ్‌లో 1938లో ఏడో నిజాం నిర్మించాడు. ఇది ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌గా పిలవబడుతుంది. ఆసియాలోనే ఇది అతిపెద్ద ఆస్పత్రి. నీలోఫర్ పిల్లల వైద్యశాలను నవాబు కోడలు నీలోఫర్ జ్ఞాపకార్థం నిర్మించారు. స్త్రీల ప్రసూతి ఆస్పత్రి, దీన్ని పురానాపూల్ బ్రిడ్జి దగ్గరిలో సిటీ కాలేజీ పక్కన నిర్మించారు. ప్రస్తుతం నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఇది మొదట్లో నిజాం నవాబు ట్రస్ట్ ఆధ్వర్యంలో నడిచేది. 1961లో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రస్తుతమున్న నిర్మాణాలు కట్టించి కొనసాగుతుంది. నిజామియా యునాని ఆస్పత్రిని ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ నిర్మించాడు.

149. కింది వాటిలో సరైనది గుర్తించండి.

నిశ్చితం (ఎ) : కార్ఖానా జిందా తిలిస్మాత్ (1920) – ఈ కంపెనీ ప్రజలు బాగా ఉపయోగించే జిందాతిలిస్మాత్, ఫారూఖి పళ్లపొడి, జిందా బామ్ అనే వస్తువులను ఉత్పత్తి చేస్తుంది

కారణం (ఆర్) : దీన్ని 1920లో ప్రసిద్ధిచెందిన లేట్ హకీం (డాక్టర్) మహ్మద్ మొహినుద్దీన్ ఫారూఖి హైదరాబాద్ పట్టణంలో స్థాపించాడు

ఎ) (ఎ), (ఆర్) రెండూ సత్యం (ఎ) కి (ఆర్) సరైన వివరణ
బి) (ఎ), (ఆర్) రెండూ సత్యం, కానీ (ఎ) కి (ఆర్) సరైన వివరణ కాదు
సి) (ఎ) సత్యం, కానీ (ఆర్) అసత్యం
డి) (ఎ) అసత్యం, కానీ (ఆర్) సత్యం

జవాబు : బి

వివరణ – కార్ఖానా జిందా తిలిస్మాత్ (1920) – ఈ కంపెనీ ప్రజలు బాగా ఉపయోగించే జిందాతిలస్మాత్, ఫారూఖి పళ్లపొడి, జిందాబామ్ అనే వస్తువులను ఉత్పత్తి చేస్తుంది. దీన్ని 1920లో ప్రసిద్ధిచెందిన లేట్ హకీం (డాక్టర్) మహ్మద్ మొహినుద్దీన్ ఫారూఖి హైదరాబాద్ పట్టణంలో స్థాపించాడు

దొమ్మటి తిరుపతి
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్

విద్య, ఉద్యోగ సమాచారం

జీఐసీలో...

జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (జీఐసీ) ఆఫీసర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 110
- **పోస్టులు:** ఆఫీసర్ (అసిస్టెంట్ మేనేజర్)
- **అర్హతలు:** ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 19
- **వెబ్‌సైట్:** www.gicre.in

సైంటిస్టు పోస్టులు....

సీఎస్ఐఆర్-సెంట్రల్ ఎలక్ట్రోకెమికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 28
- **పోస్టులు:** సైంటిస్ట్
- **అర్హతలు:** పోస్టును బట్టి ఎంఈ/ఎంటెక్, పీహెచ్‌డీతోపాటు అనుభవం ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 31
- **వెబ్‌సైట్:** https://www.cecri.res.in

ముంబై పోర్ట్‌లో...

ముంబై పోర్ట్ అథారిటీలో రెగ్యులర్/కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 23
- **పోస్టులు:** పైలట్, మెరైన్ ఇంజినీర్, డిప్యూటీ ప్లానర్, అసిస్టెంట్ పోర్ట్ సేఫ్టీ అండ్ ఫైర్ ఆఫీసర్
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 31
- **వెబ్‌సైట్:** www.mumbaiport.gov.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

2025లో ప్రారంభ ఖో ఖో ప్రపంచ కప్ ఎక్కడ జరగనుంది?

పోటీ పరీక్షల ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

1. వినూత్నమైన ఆరోగ్య ఉత్పత్తులను ముఖ్యంగా బయోటిక్స్‌ను మార్కెట్‌లోకి తీసుకురావడానికి భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ హైదరాబాద్ ఏ సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది?
1) ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ, గువాహటి
2) ఢిల్లీ యూనివర్సిటీ
3) ఐఐఎస్‌సీ యూనివర్సిటీ
4) ఐఐటీ ఢిల్లీ

2. కేంద్ర బడ్జెట్ 2024-25లో ఆర్థిక మంత్రి జూలై 23న ప్రకటించినట్లు ప్రధానమంత్రి ముద్రా యోజన కింద రుణాల పరిమితిని ప్రస్తుత రూ.10 లక్షల నుంచి ఎంత వరకు పెంచారు?
1) రూ.15 లక్షలు 2) రూ.18 లక్షలు
3) రూ.20 లక్షలు 4) రూ.25 లక్షలు

3. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బీమా అవగాహనను పెంపొందించడానికి మారుతి సుజుకి ఇన్సూరెన్స్ బ్రోకింగ్‌తో ఏ సాధారణ బీమా కంపెనీ భాగస్వామ్యం కలిగి ఉంది?
1) Bajaj allianz insurance
2) Bharati axa insurance
3) Kotak mahindra life insurance
4) Liberty general insurance

4. మొదటి డ్రై పోర్ట్‌ను అక్టోబర్ 21న పరిశ్రమల మంత్రి నితీశ్ మిశ్రా బీహార్‌లో ఎక్కడ ప్రారంభించారు?
1) పాట్నా 2) గయా
3) ముజఫర్‌పూర్ 4) బిహ్టా

5. యునెస్కో నివేదిక ప్రకారం 2015, 2024 మధ్య భారతదేశం తన జీడీపీలో విద్యపై ఎంత శాతం ఖర్చు చేసింది?
1) 3.1 – 3.6 2) 2.4 – 2.6
3) 4.1 – 4.6 4) 5.1 – 5.6

6. గ్లోబల్ యాంటీ రేసిజం చాంపియన్‌షిప్ అవార్డు 2024ను గెలుచుకున్న ఊర్మిళ చౌదరి ఏ దేశస్థురాలు?
1) ఇండియా 2) నేపాల్
3) బంగ్లాదేశ్ 4) శ్రీలంక

7. న్యూఢిల్లీలో ఏ ఇంటర్ గవర్నమెంటల్ కన్సల్టేషన్‌కు పీఎం మోదీ, జర్మన్ చాన్స్‌లర్ ఒలాఫ్ స్కోల్జ్ సహ అధ్యక్షులుగా ఉన్నారు?
1) 6th 2) 7th 3) 8th 4) 9th

8. 2024, అక్టోబర్‌లో 7.98 శాతం కూపన్ రేటుతో బాసెల్ 3 కంప్లయింట్ అడిషనల్ టైర్ బాండ్ జారీ కింద ఏ బ్యాంకు రూ.ఐదు వేల కోట్లను సేకరించింది?
1) ఎస్బీఐ
2) హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు
3) ఐసీఐసీఐ 4) కెనరా బ్యాంకు

9. సింగపూర్-ఇండియా మారిటైమ్ ద్వైపాక్షిక వ్యాయామం ఎన్నో ఎడిషన్‌ను అక్టోబర్ 23 నుంచి 29 వరకు నిర్వహించారు?
1) 30 2) 31 3) 32 4) 33

10. ఆయుష్ మంత్రిత్వ శాఖ న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేదలో అక్టోబర్ 29న ఎన్నో ఆయుర్వేద దినోత్సవాన్ని జరుపుకొంది?
1) 5 2) 6 3) 9 4) 10

సమాధానాలు			
1.1	2.3	3. 4	4. 4
5.3	6.2	7.2	8.1
9.2	10.3		

1. 2025లో ప్రారంభ ఖో ఖో ప్రపంచ కప్ ఎక్కడ జరగనుంది?
1) న్యూఢిల్లీ 2) భువనేశ్వర్
3) పుణె 4) అహ్మదాబాద్

2. ప్రపంచంలో అత్యంత విలువైన కంపెనీగా యాపిల్‌ను అధికారికంగా ఎవరు అధిగమించారు?
1) అమెజాన్ 2) ఆల్ఫాబెట్
3) ఎన్‌విడియ 4) మైక్రోసాఫ్ట్

3. ఇండియన్ నేవీ 7వ యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్ శాలో వాటర్ క్రాఫ్ట్ పేరు?
1) అభయ్ 2) విక్రాంత్
3) వీర్ 4) ప్రహార్

4. ఏ డిజిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్లాట్‌ఫాం తన మొబైల్ యాప్‌లో 9.5 శాతం వడ్డీ రేటుతో ఇన్‌స్టంట్ ఫిక్స్‌డ్ డిపాజిట్ ఉత్పత్తిని ప్రారంభించింది?
1) మొబిక్విక్ 2) రోజర్ పే
3) పేటీఎం 4) ఫోన్ పే

5. హనుమాన్ ఎ1 ద్వారా ప్రారంభించిన భారతదేశపు తొలి పునాది ఎ1 మోడల్ పేరు?
1) హనుమాన్ మోడల్
2) ఇండియా
3) ఏఐ భారత్ 4) ఎవరెస్ట్ 1.0

6. లీడర్‌షిప్ సమ్మిట్ 2024ను ఏ రాష్ట్రంలో నిర్వహించారు?
1) తెలంగాణ 2) తమిళనాడు
3) మహారాష్ట్ర 4) రాజస్థాన్

7. కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లు ఏ వయస్సు తర్వాత అదనపు కారుణ్య పెన్షన్ పొందుతారు?
1) 65 2) 70 3) 75 4) 80

8. జెయింట్ సాల్మన్ కార్ప్ ప్రస్తుత స్థితి ఏమిటి?
1) Critically
2) Endangered
3) Vulnerable
4) Least concern

9. బీహార్‌లో రూ.7,160 కోట్ల విలువైన వివిధ ప్రాజెక్టులకు ఇటీవల ఎవరు ప్రారంభోత్సవం చేసి శంకుస్థాపన చేశారు?
1) మోదీ 2) రాజ్‌నాథ్ సింగ్
3) నితీశ్ కుమార్ 4) జితేంద్ర సింగ్

10. అంతర్జాతీయ యానిమేషన్ దినోత్సవాన్ని ఏటా ఏ రోజున నిర్వహిస్తారు?
1) అక్టోబర్ 25 2) అక్టోబర్ 26
3) అక్టోబర్ 27 4) అక్టోబర్ 28

11. దేశ కృత్రిమ మేధస్సు సామర్థ్యాలను వేగవంతం చేయగల పెద్దస్థాయి ఏఐ మౌలిక సదుపాయాలను నిర్మించడానికి ఎన్విడియాతో ఏ కంపెనీ భాగస్వామ్యం కలిగి ఉంది?
1) ఇన్ఫోసిస్ 2) ఐబీఎం
3) రిలయన్స్ ఇండస్ట్రీస్
4) టీసీఎస్

12. ఎన్విరాన్‌మెంట్‌షిప్ ఇండెక్స్ ప్లాట్‌ఫాంలో దేశంలోని ఏ నౌకాశ్రయం ప్రోత్సాహక ప్రదాతగా జాబితా చేశారు?
1) కాండ్లా పోర్ట్ 2) కొచ్చిన్ పోర్ట్
3) మోర్ముగో పోర్ట్ 4) పారాదీప్ పోర్ట్

13. నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్, ఇండియన్ ఆర్మీ భాగస్వామ్యంతో సోలార్ హైడ్రోజన్ ఆధారిత మైక్రోగ్రిడ్‌ను ఎక్కడ ఏర్పాటు చేసింది?
1) లడఖ్ 2) జమ్మూ కశ్మీర్
3) హిమాచల్ ప్రదేశ్ 4) తెలంగాణ

14. అండర్-23 రెజ్లింగ్ వరల్డ్ చాంపియన్‌షిప్ 2024లో ఏ దేశంలో భారత్ రజతం, కాంస్యం గెలుచుకుంది?
1) సెర్బియా 2) బల్గేరియా
3) అల్బేనియా 4) క్రొయేషియా

15. డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీతో అంతరిక్ష కేంద్రంలో బయో టెక్నాలజీ ప్రయోగాలు చేసేందుకు ఏది ఒప్పందం చేసుకుంది?
1) డీఆర్‌డీవో 2) ఇస్రో
3) జాక్సా 4) హెచ్ఏఎల్

16. యూరప్‌కు చెందిన సఖారోవ్ బహుమతిని ఎవరు గెలుచుకున్నారు?
1) Carlos soubtte
2) Corina machado
3) Edmundo gonzlez
4) 2, 3

17. అక్టోబర్ 24న విడుదల చేసిన తాజా ఫిఫా ర్యాంకింగ్స్‌లో భారత పురుషుల ఫుట్‌బాల్ జట్టు ఏ స్థానంలో ఉంది?
1) 123 2) 124
3) 125 4) 126

18. 2024, అక్టోబర్ నాటికి ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ప్రకారం దేశంలో అత్యంత కలుషితమైన నగరం?
1) హైదరాబాద్ 2) న్యూఢిల్లీ
3) గాజియాబాద్ 4) చెన్నై

19. గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ ద్వారా 2024లో దేశంలోని ఉత్తమ బ్యాంకు బిరుదును ఏ బ్యాంకు పొందింది?
1) ఎస్బీఐ
2) బ్యాంక్ ఆఫ్ బరోడా
3) యాక్సిస్ బ్యాంకు
4) యూనియన్ బ్యాంకు

20. సెంట్రల్ బ్యాంక్ రిపోర్టు కార్డ్స్ 2024లో ఆర్బీఐ గవర్నర్ జనరల్ ఏ గ్రేడ్‌ను కైవసం చేసుకున్నారు?
1) ఎ+ 2) బి+
3) సి+ 4) బి++

21. వాషింగ్టన్‌లో జరిగిన 31వ వార్షిక బెస్ట్ బ్యాంకు అవార్డ్స్ సందర్భంగా గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ దేశంలోని ఏ బ్యాంకుకు బెస్ట్ బ్యాంకు అవార్డు లభించింది?
1) పంజాబ్ నేషనల్ బ్యాంకు
2) కెనరా బ్యాంకు
3) ఎస్బీఐ 4) దేనా బ్యాంకు

22. వరల్డ్ జస్టిస్ ప్రాజెక్ట్ రూల్ ఆఫ్ లా ఇండెక్స్ 2023 ప్రకారం 142 దేశాల్లో భారత్ ఎన్నో స్థానంలో నిలిచింది?
1) 79 2) 63 3) 80 4) 90

23. నేషనల్ అగ్రికల్చర్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ నూతన మేనేజింగ్ డైరెక్టర్‌గా కేంద్ర ప్రభుత్వం ఎవరిని నియమించింది?
1) దీపక్ అగర్వాల్
2) రాహుల్ మిశ్రా
3) ఆకాశ్ ముఖర్జీ
4) ప్రచన్న చరణ్

24. ప్రాజెక్టు చీతాలో భాగంగా ఏటా 14 చిరుతలను తీసుకొచ్చేందుకు ఇటీవల ఏ దేశంతో భారత్ ఒప్పందం కుదుర్చుకుంది?
1) నమీబియా 2) కెన్యా
3) జాంబియా 4) నైజీరియా

25. ఆర్థిక స్థితిగతులతో నిమిత్తం లేకుండా 70 ఏళ్లు దాటిన సీనియర్ సిటిజన్లు అందరికీ ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన ప్రధాని ఏ రోజు ప్రారంభించారు?
1) అక్టోబర్ 21 2) అక్టోబర్ 29
3) అక్టోబర్ 28 4) అక్టోబర్ 1

సమాధానాలు			
1. 1	2. 3	3. 1	4. 1
5. 4	6. 4	7. 4	8. 2
9. 3	10.4	11.3	12.3
13.1	14.3	15.2	16.4
17.3	18.2	19.1	20.1
21.3	22.1	23.1	24.2
25.2			

1. రైటర్స్ విలేజ్ అనే సాంస్కృతిక కార్యక్రమాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది?
1) ఉత్తరాఖండ్ 2) అసోం
3) బీహార్ 4) ఒడిశా

2. భారతదేశ తూర్పు తీరాన్ని తాకిన తుఫానుకు దానా అని పేరు పెట్టిన దేశం?
1) బంగ్లాదేశ్ 2) మయన్మార్
3) ఖతార్ 4) ఇరాన్

3. గ్లోబల్ ఎకోసిస్టమ్స్ అట్లాస్ చొరవ కొలంబియాలో ఏ కార్యక్రమంలో ప్రారంభించారు?
1) అన్ బయోడైవర్సిటీ కాన్ఫరెన్స్-కొలంబియా
2) ఏషియా క్లీన్ ఎనర్జీ సమ్మిట్-సింగపూర్
3) బ్రిక్స్ సమ్మిట్-కజాన్
4) ఏదీకాదు

4. అల్జీమర్స్ వ్యాధి చికిత్స కోసం నూతన నాన్ టాక్సిక్ అణువులను ఏ సంస్థ అభివృద్ధి చేసింది?
1) ఎయిమ్స్ (న్యూఢిల్లీ)
2) ఐఐఎస్‌సీ (బెంగళూరు)
3) అగార్కర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (పుణె)
4) సైంటిఫిక్ ఇన్నోవేటివ్ (చెన్నై)

5. వార్తల్లో కనిపించే నేషనల్ మిషన్ ఫర్ మాన్యుస్క్రిప్ట్స్‌ను ఏ మంత్రిత్వ శాఖ ద్వారా స్థాపించారు?
1) పర్యాటక, సాంస్కృతిక శాఖ
2) విదేశాంగ శాఖ
3) పట్టణాభివృద్ధి శాఖ
4) రక్షణ శాఖ

6. ఇండియా ఫ్రేమ్‌వర్క్ కోసం డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గ్రోత్ ఇనిషియేటివ్‌పై ఏ దేశాలు సంతకం చేశాయి?
1) రష్యా, చైనా
2) యూఎస్ఏ, జపాన్, సౌత్ కొరియా
3) యూకే, ఆస్ట్రేలియా, కెనడా
4) న్యూజిలాండ్, జర్మనీ, ఫ్రాన్స్

7. డాంగ్ ఫెంగ్-26 క్షిపణిని ఏ దేశం అభివృద్ధి చేసింది?
1) చైనా 2) రష్యా
3) ఇజ్రాయెల్ 4) ఇరాన్

8. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్‌గా అధికారికంగా బాధ్యతలు చేపట్టిన అధికారి పేరు?
1) విపిన్ కుమార్ 2) విజయ్ కృష్ణ
3) నీరజ్ పటేల్ 4) ప్రీతమ్ జోష్

9. తెలంగాణ దర్శిని చొరవకు సంబంధించి ప్రాథమిక దృష్టి ఏమిటి?
1) మెడికల్ టూర్స్ ఫర్ పేషెంట్స్
2) రిలీజియస్ టూర్స్ ఫర్ పిలిగ్రిమ్స్
3) ఎడ్యుకేషన్ టూర్స్ ఫర్ స్టూడెంట్స్
4) రూరల్ టూర్స్ కార్పొరేట్స్

10. ఒక ఐకానిక్ హస్తకళ ఘర్చోలా కేంద్ర ప్రభుత్వంచే భౌగోళిక సూచిక ట్యాగ్‌ను పొందింది. ఇది ఏ రాష్ట్రానికి చెందింది?
1) మధ్యప్రదేశ్ 2) గుజరాత్
3) అసోం 4) హర్యానా

11. వై భారత్ మేటర్స్ పుస్తకాన్ని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఎక్కడ విడుదల చేశారు?
1) దుబాయ్ 2) అబుదాబి
3) దోహ 4) పారిస్

12. సంయుక్త సైనిక విన్యాసాలను పెంచడానికి, మెరుగుపరచడానికి భారత్ ఏ దేశంతో అంగీకరించింది?
1) సింగపూర్ 2) ఇండోనేషియా
3) రష్యా 4) ఉక్రెయిన్

సమాధానాలు			
1. 1	2. 3	3. 1	4. 3
5. 1	6. 2	7. 1	8. 1
9. 3	10. 3	11. 2	12. 1

సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639